Govt Degree college

Manuguru

Telugu project

Scanned with CamScanner

## ఉపోద్ఘాతం :-

మాతృమూర్తిపై, మాతృభూమిపై, మనసున్న ప్రతి మనిషికి అవ్యాజమైన ప్రేమ, గౌరవం ఉంటుంది. అందుకే "మాతృదేవో భవ" అని మనకు జన్మనిచ్చిన తల్లిని మొట్టమొదటగా స్మరించుకుంటున్నాం. 'తల్లి ఒడి మొదటి బడి' అన్నారు. వ్యక్తి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. "జననీ జన్మ భూమిశ్చ, స్వర్గాదపిగరీయసి" అనడంలో మాత, మాతృభూమి, స్వర్గం కంటే మిన్న అని తెలుస్తుంది. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వచ్చేది మాతృభాష.

## మాతృభాష :-

Mother Tongue అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా నేడు మాతృభాష అనే పదం వ్యవహారంలో ఉంది. శిశువు మొట్టమొదట సారిగా తానొక భాషను నేర్చుకుంటున్నాననే జ్ఞానం లేనప్పుడు, తనలో ఉన్న అనుకరణ అనే సహజ ప్రవృత్తితో తన పరిసరాలలోని వారి మాటలను అనుకరిస్తూ, జీవితంలో మొట్ట మొదటి సారిగా నేర్చుకునే భాషే "మాతృభాష". శిశువు సౌందర్య దృష్టిని ఆనందానుభూతిని వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష అని గాంధీజీ భావించారు. "దేశ భాషలందు తెలుగు లెస్స" అని సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీ కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదలో తన ఇష్ట దైవమైన (శ్రీకాకుళ ఆంధ్ర) మహావిష్ణువుతో చెప్పించారు.

Scanned with CamScanner

# మాతృభాష విశిష్టత - ప్రాముఖ్యత

మన మాతృభాష తెలుగు. మాతృభాష సహజంగా అలవడుతుంది. అప్రయత్నంగా, సహజంగా వచ్చేది మాతృభాష. ఏ భాషను శిశువు అసంకల్పితంగా మాట్లాడుతాడో, ఏ భాష ఇతర భాషల అభ్యాసనం పై ప్రభావం చూపుతుందో ఆ భాషనే మాతృభాష అంటారు.

## వ్యక్తిత్వం

తెలుగు భాష స్వతంత్రమైన భాష. తెలుగు భాష సహజ స్వరూపం ఈ భాషలోని మూల పదాలైన సంఖ్యావాచకాలు, సంబంధ నామవాచకాలు, సర్వనామాలలో కనబడుతుంది.

## లిపి

తెలుగు వారు మొదటి నుండి రాత విషయంలో చాలా పట్టింపుతో ఆలోచిస్తున్నారు అతే! ముత్యాల కోవ వంటి రాసే అలంకారాలు చేసుకున్నట్లు మన సాహిత్యంలో నిదర్శనాలున్నాయి. శాసనాలలో ఆకులలో లేని అందం తెలుగు లిపిలో ఉన్నట్లు గుర్తించవచ్చు. ప్రస్తుత లిపి సుందరంగా, ఆకర్షణీయంగా ఉంది.

## వర్ణమాల

తెలుగు భాషకు ఏ భాషకు లేనంత వర్ణమాల ఉంది. ఈ భాషను నేర్చుకోవటం కష్టంగా తోచినా, ఈ వర్ణమాల వలన కలిగే ప్రయోజనాలు తెలిస్తే దానిని స్వయంగా భావించలేరు. ఇంగ్లీషు భాషలో వర్ణక్రమం, ఉచ్చారణలకు పొందిక లేకపోవటానికి వర్ణమాల చిన్నది కావటమే కారణమని, అందువల్ల వర్ణమాలను నేర్చుకోవటం సులభమైన ఆ భాషలో పఠన, లేఖన, సంభాషణాదులను అభ్యసించడం కష్టమని అంగీకరించక తప్పదు.

## ఉచ్ఛారణ

బోధపరచినం వినేవారికి ఉచ్ఛారణలో ఉన్న ఆకర్షణ, మాధుర్యం తెలుస్తుంది. అందుకు మూల కారణం మన భాషలోని స్వర విశేషమే.

## స్పష్టత

ఏ భాషకూ లేనంతా అక్షరాల సంపద ఉంది. ఇతర భాషలలాగా పలుకుతున్నా, పద మధ్యలో అక్షరాలను ఒత్తుల్లలాగే తెల్పి యింగి పలికే భాష కాకపోవటంలా, ఏ భాషలలో లేని స్పష్టత, అంతర్గతంగాను సౌలభ్యం తెలుగు భాషకు ప్రత్యేక లక్షణాలుగా భాసిల్లుతున్నాయి.

## శ్రావ్యత

తెలుగు భాష అజంత భాష కావటం ప్రతి పదాన్ని స్పష్టంగా పలికే వీలవుతుంది. అజంతమవటంలా ఈ భాషకు స్పష్టత కాకుండా శ్రావ్యత కూడా సంతరించుకుంది. స్పోటకవయాభిమానాలకి పేరుపొందిన పలుకుబడు సంగీతంలా పోలిక సంపాదన ఆంగ్లభాషా కృతులను అభ్యసించే తప్పటడుగులోనే తెలుగు భాషలోని ప్రత్యేకతకు నిదర్శనం.

Scanned with CamScanner

# మాధుర్యం

తెలుగు మాధుర్యం మన దేశీయులనే కాకుండా, విదేశీయులను కూడా ఆకర్షించ కలగడం విశేషం. దానికి శ్రీ సి.పి బ్రౌన్ తెలుగు భాష గురించి చేసిన ప్రశంసయే ఉదాహరణం.

# సంధి

సంధి ఈ భాషకు గల సహజ లక్షణం. ఉదా:- చింత-ఆకు, ఏమి-అది, దాని-అంత మొ॥నవి.

# సారళ్యం

సంస్కృత భాషలో అరుదైన సారళ్యం తెలుగు భాషలో కుదురుకొని ఉండటం మరొక విశేషం.

# సౌకుమారం

దీర్ఘమైన మాటలుగాని, సమాసాలుగాని లేకుండా ఆలతి పదాల కూర్పు తెలుగు భాషకు సౌకుమార్యతకు, సొంపుగానికి ప్రస్ఫుటం అవుతుంది.

## గాంభీర్యం

సంస్కృత భాష నుండి సంక్రమించిన ఛందస్సు, మహాప్రాణముల వల్ల శబ్దగాంభీర్యం చేకూరి ఎంతటి గంభీర భావాన్నైనా ప్రకటించగల సామర్థ్యం ఈ భాషకు అలవడింది.

## జంట కట్టుడు

ఇది ఈ భాషకు గల విశేష లక్షణం. ఆటా-పాటా, మాటా-మంతి మొదలైనవి.

## యతిప్రాసలు

యతిప్రాసలు ఈ భాషకు గల జీవగర్ర. వీటివల్ల దీనికి కలుగుతున్న సొగసు, మాధుర్యం ఇంతింత అని చెప్పలేం. తెలుగువారి వ్యవహారంలో ఇవి అప్రయత్నంగా ప్రత్యక్షమవుతాయి. ఇన్ని అసామాన్య లక్షణాలు కలిగి ఉండటం వల్లనే "దేశభాషలందు తెలుగు లెస్స" అని కవి సార్వభౌముడు శ్రీనాథుడు కీర్తించాడు.

## విదేశీయుల ప్రశంసలు

ఆనాటి రాయలు చేతనే కాక తెలుగు భాష ప్రాచ్య భాషలలో మధురమైనదిగా మకుటాయమానమైనది అని పాశ్చాత్యులు ప్రశంసించారు. ఆ గౌరవం పొందటానికి తెలుగు భాషకు గల అర్హత ఏమిటి ఏ ఇతర భాషలకు లేదని అయితే, విజ్ఞాన సాంకేతిక పదజాలానికి పుట్టినిల్లు కాగలదని వక్కాణించారు.

## అధికార భాషగా తెలుగు

ఒక జాతి సాంస్కృతిక అభివృద్ధికి కీలకమైన వాటిలో భాష కూడా ఒకటి. ఒక జాతి నాగరికతను, సంస్కృతిని, ప్రజా జీవనాన్ని భాష ప్రతిబింబిస్తుంది. భాష కేవలం భావవ్యక్తీకరణ, భావ ప్రకటన సాధనంగానేగాక, భావాలను సమైక్యపరచి మనుష్యులలో ఏకత్వాన్ని సాధించటానికి దోహదం చేస్తుంది. పరిపాలన నిర్వహించటానికి ప్రపంచంలో ఏ దేశంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా అత్యధిక సంఖ్యాకులు మాట్లాడే భాష అధికార భాష అవుతుంది.

# బోధన మాధ్యమంగా తెలుగు ప్రయోజనాలు

బోధన మాధ్యమంగా తెలుగు ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలు క్రింది విధంగా ఉన్నాయి.

మాతృభాషలో విషయాన్ని వ్యక్తం చేయడం, బోధించడం, అభ్యసించడం సులభం.

మాతృభాషలో అభ్యసనం వల్ల కంఠస్థం చేయకుండా భావాలను గుర్తుపెట్టుకొని రాయవచ్చు.

మాతృభాషలో విద్యార్థి స్వీయంగా చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకొంటారు.

మాతృభాష మాధ్యమం వల్ల దేశీయ భాషలు అభివృద్ధి చెందుతాయి.

మాతృభాష మాధ్యమం వల్ల అభ్యసనం చురుకుగా సాగుతుంది.

సామాజిక స్పృహ పెంపొందుతుంది.

మాతృభాష మాధ్యమంలో విద్యార్థులకు అభ్యసనం క్రీడలా సాగి మానసిక శ్రమ, అలసట లేకుండా ఉల్లాసంగా వివిధ విషయాలను సులభంగా నేర్చుకొంటారు.

మాతృభాషా మాధ్యమంలో చదవడం వల్ల ఆ భాషకు తగిన గౌరవం కల్పించిన వారవుతాం.

# తెలుగును మర్చిపోతున్న నేటితరం

నేటి తరం విద్యార్థి బాలబాలికలు ఆంగ్ల మాధ్యమంలో ఉంటున్నారు. ఎవరిని చూసిన అధిక శాతం ఆంగ్లంలోనే మాట్లాడుతున్నారు. తెలుగులో మాట్లాడితే నామోషీగా భావిస్తున్నారు. కొంత మందికి అయితే కొన్ని పదాలకు అర్థాలు కూడా తెలియదు. కొంత మందికి తెలుగు పదాలు, గుణకారాలు, ఒత్తులు పలకటం తెలియటం లేదు. కొందరికైతే తెలుగు పదాలను కూడా గుర్తుపట్టలేకు-న్నారు. తెలుగు చదవడం, రాయడం కూడా తెలియడం లేదు. ఏదో ముక్కిమూలిగి 35 మార్కులు తెచ్చుకుంటే చాలు అని భావిస్తున్నారు.

# నేటితరం తెలుగు మర్చిపోవటానికి కారణాలు

తెలుగు వారు అంత త్వరగా తెలుగును మర్చిపోతారు. కాని తెలుగు మాధ్యమం వలన కలిగే కొన్ని సమస్యల వలన ఆంగ్ల మాధ్యమంను వినియోగిస్తున్నారు. ఈ విధంగా తెలుగును మర్చిపోతున్నారు. అవేమిటో చూద్దాం.

1. అనువాద సమస్యలు
2. విదేశీ ఉద్యోగాల సమస్యలు
3. పోటీ పరీక్షలలో సమస్యలు

## అనువాద సమస్య

ఆంగ్ల భాషలో ఉన్న గ్రంథాలను తెలుగులోకి అనువదించడం కష్టమని కొందరంటారు. సాంకేతిక పదాలకు సరైన పదాలను తెలుగులో రాయలేమని కొందరు భావిస్తారు.

## నివారణ

నన్నయ్యకు ముందు తెలుగులో రచనలు లేనప్పుడు, సంస్కృత పదాలకు కొన్ని చేర్పులు చేసి తెలుగు పదాలుగా తెలుగులో భావానువాదం చేయలేదా??

## పోటీ పరీక్షలలో సమస్యలు

అఖిల భారత సర్వీసులకు, మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రవేశ పరీక్షలలో ఆంగ్ల మాధ్యమంలో చదివిన రాణిస్తారని, మాతృభాషలో చదివిన వారు రాణించలేరని అనుకోవడం పొరపాటు. ఈ మధ్యకాలంలో పలువురు గ్రామీణ విద్యార్థులు, మాతృభాష మాధ్యమంగా చదివినవారు పోటీ పరీక్షలలో, ఉద్యోగాల అర్హత పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభను చూపి కేంద్ర సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఎంపిక అవుతున్నారు.

## ఇతర నైపుణ్యాలు

ఉపాధ్యాయులకి అన్ని శాస్త్రాలు, భాషా సాహిత్యాలు పరిచయం ఉండాలి. తెలుగు భాషపై, సాహిత్యంపై ప్రభావం చూపిన ఇతర దేశ భాషలు, వాటి సాహిత్యాలు పరిచయం ఉండాలి.

# విదేశీ ఉద్యోగాల సమస్య

ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్ళి ఉద్యోగాలు చెయ్యాలంటే, తెలుగు మాధ్యమంలో చదివిన వారు పనికిరారని, ఆంగ్ల మాధ్యమంలో చదివినవారే పనికివస్తారని ఒక అభిప్రాయం.

## నివారణ

గతంలో అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పని చేసిన వావిలాల గోపాలకృష్ణయ్య ఏమన్నారో చూడండి. 'ఇంగ్లీష్‌లో చదివిన అందరికి ఉద్యోగాలిస్తే, నా ఉద్యమం మానుకుంటాను.' అయినంకా పోయే నలుగురి కోసం అందరూ ఇంగ్లీష్‌లోనే చదవాలా? కానీ మన దేశంలో త్రిభాషా సూత్రం ప్రకారం మూడు భాషలు కొన్ని రాష్ట్రాల వారు విధిగా నేర్చుకున్నా, ఆంగ్ల భాషను తప్పకుండా నేర్చుకుంటున్నారు.

Scanned with CamScanner

# ముగింపు

ప్రస్తుతం ప్రపంచంలో తెలుగు భాష పలుచోట్ల వాడుకలో ఉంది. ప్రపంచంలో 16 వ స్థానంలో ఉంది. దేశంలో రెండవ స్థానంలో ఉంది. ఈ విధంగా తెలుగు ప్రపంచ భాషగా ఒక గొప్ప విశిష్టతను కలిగి ఉంది. అధికార భాషగా తెలుగు అమలుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో వ్యవహరించాలి. సెలవు చీటి దగ్గర నుండి ఆఫీసు వ్యవహారం వరకు కచ్చితంగా తెలుగునే అమలు చేయాలి.